
కథ



# ఇలా చేసి చూద్దాం

అభిమన్యు

సమయం రాత్రి 8.15ని.లు. సత్యమూర్తి ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి సీరియస్‌గా టి.విలో వస్తున్న సీరియల్ చూస్తున్నారు భార్య పిల్లలు.

"కొత్త మొగుడు – పాత పెళ్లాం...." సీరియల్ గత మూడు సంవత్సరాల నుంచి విసుగు, విరామం లేకుండా చూస్తున్నారు సత్యమూర్తి భార్య పిల్లలు.

సత్యమూర్తి ఇంటికి వచ్చిపావుగంట అయింది. భార్యగాని, పిల్లలుగాని, తనను పట్టించుకోలేదు. సరికదా మంచం మీద కూర్చోని ఒళ్లో కంచాలు పెట్టుకొని భోజనం చేస్తున్నారు. ఆ దృశ్యం సత్యమూర్తికి కొత్త కాదు.

సీరియల్ అయిపోయినట్లుంది....టైటిల్ సాంగు వినిపిస్తుంది. సత్యమూర్తి భార్య ఎంగిలి కంచం చేత్తో పట్టుకొని, ముఖానికి నవ్వు పులుముకొని "మీరు రావడం చూసానండీ.... ఎలాగూ సీరియల్ అయిపోవచ్చిందని చూస్తూ ఉండిపోయాను.'' అని వంటగదిలోకి నడిచింది. ఆమె నడుస్తుంటే చిన్న సైజు ఏనుగు పిల్ల నడుస్తున్నట్లుగా వుంది సత్యమూర్తికి.

సత్యమూర్తి సన్నంగా, తెల్లగా కాస్త అందంగా వున్న సునందను కావాలని పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు. శ్రీదేవి, సాగర్. పిల్లలిద్దరూ గడుగ్గాయిలు....పది, తొమ్మిది చదువుతున్నారు.

సత్యమూర్తి నీట్‌గా డ్రెస్ చేసుకొని...చెదరని క్రాఫ్‌తో, చెరగని చిరునవ్వుతో శుభ్రత కలిగి వుంటాడు. అలాగే తన పరిసరాలు కూడా నీట్‌గా వుండాలని కోరుకుంటాడు.

'పొదుపు-శుభ్రత' పాటిస్తే ఏ వ్యక్తియైనా జీవితంలో రాణిస్తాడని సత్యమూర్తి నమ్మకం. అందుకే అనవసరపు ఖర్చులకి, భేషజాలకి పోడు.

పెళ్లి అయిన మొదటిరోజుల్లో సత్యమూర్తి ఏం చెప్పినా 'మోస్ట్ ఒబేడియంట్ వైఫ్'లా తలాడించేది సునంద. అది చూసి సత్యమూర్తి మురిసిపోయేవాడు.

సునందకి జాలీ లైఫ్ అంటే ఇష్టం. పెళ్లి చూపుల్లో సత్యమూర్తిని చూసి, మంచి ఉద్యోగం కదాయని పెళ్లికి ఒప్పుకుంది. 'పొదుపు – శుభ్రత' గురించి సత్యమూర్తి తరచూ సుత్తి వేస్తుంటే తప్పని సరై తలాడించేది.

భోజనం చేసి పది గంటలకి మంచం ఎక్కినా చాలాసేపటి వరకూ సత్యమూర్తికి నిద్రపట్టలేదు. అందుక్కారణం సునంద మంచం మీద కూర్చొని, చేతిలోని రిమోట్‌తో ఛానెళ్లు మారుస్తూ....మారుస్తూ టి.వి.చూడ్డం వలన ఈ తంతు రోజూ వుండేదే.

ఎప్పుడు నిద్ర పట్టిందో నిద్ర పట్టింది. అలా మంచి నిద్రలో వున్న సత్యమూర్తి ముఖం మీద అటక మీద నుంచి ఐదు లీటర్ల ప్లాస్టిక్ కేన్ 'ధఢీ' మని పడింది. 'అయ్యబాబోయ్!' అని త్రుళ్లిపడి లేచాడు సత్యమూర్తి. భయంతో లైట్ వేసి చూసాడు. పక్కనే సునంద కుంభకర్ణుడి సోదరిలా గురకపెట్టి నిద్రపోతోంది. అటక మీద సూట్‌కేసులు, బ్యాగులు, టేబుల్ ఫ్యాన్, ప్లాస్టిక్ డబ్బాలు వరుసగా పేర్చి వున్నాయి. వాటి మీద ఓ నల్లపిల్లి కూర్చొని సత్యమూర్తి వైపు గుర్రుగా చూసి 'మ్యావ్...మ్యావ్'మని అరవడం ప్రారంభించింది. లైట్ కాంతిలో దాని కనుగ్రుడ్లు అగ్నిగోళల్లా మెరుస్తున్నాయి.

సత్యమూర్తి గదినంతా ఒక్కసారి పరిశీలనగా చూసాడు. గదిలో ఓ వైపు ఇనుప బీరువా...దాని మీద దేవుడి బొమ్మల స్టిక్కర్లు అంటించి వున్నాయి. మరో వైపు టివి దాని మీద కప్పిన క్లాత్ ఉతికి ఎన్ని నెలలైందో...! ఆ పక్కనే డ్రెస్సింగ్ టేబుల్ దాని మీద పౌడర్ డబ్బాలు, తిలకం సీసాలు, క్రీమ్ ట్యూబులు, బొట్టు ప్యాకెట్లు, హెయిర్ బ్యాండ్సు, దువ్వెనలు చిందరవందరగా పడివున్నాయి. అద్దం నిండా తిలకం మచ్చలు, బొట్టు స్టిక్కర్లు... చూడ్డానికి అసహ్యంగా వుంది. గదిలో ఓ మూల రెండు ప్లాస్టిక్ కుర్చీలు, కాలు విరిగిన స్టూలు... గది మధ్యలో డబుల్‌కాట్, పరుపు కింద సునంద భద్రంగా దాచిన ప్లాస్టిక్ కవర్లు, చుట్ట చుట్టిన రిబ్బన్లు, మంచం కింద రేకు డబ్బాలు, అట్టపెట్టెలు... ఇదంతా చూసిన సత్యమూర్తికి ఒక్క విషయం అర్థంకాలేదు. అదేంటంటే... "తను నిద్ర పోయేది పడకగదిలోనా...!? లేదా కొట్టు గదిలోనా...!?''అని

బాగా తెల్లవారాక సునంద సత్యమూర్తిని నిద్ర లేపి కాఫీ ఇచ్చింది. సత్యమూర్తి కాఫీ త్రాగి కోపాన్నంతా భార్య మీద చూపించాడు.

"ఇంట్లో నువ్వేం చేస్తున్నావ్...!? ఈ ఇల్లు ఎలా వుందో చూసావా...!? ఒక్కసారి చూడు... ఇంటి నిండా మట్టి, బూజులు... ఇంటిని చూసి ఇల్లాలిని చూడమన్నారు. నీకు ఎంత సేపూ ఆ టివి తప్ప ఇంకేం పట్టదు. తెలుగు ఛానెళ్లు సరిపోవు గావాల హిందీ, తమిళం, కన్నడం...అన్ని ఛానెళ్లు కావాల్సొచ్చింది ఈ ముఖానికి....''

"నాలుగదు రోజుల్నుంచి పనిమనిషి రాలేదు.....'' స్థిమితంగా అంది సునంద.

"పనిమనిషి రాకపోతేనేం.......నువ్వు చేయలేవా...? బొండాంలా వున్నావు. కాస్త ఒళ్లు వొంచితే కొవ్వు అయినా కరుగుతుంది. ఛ.....ఛ.....నీకులాగే నీ పిల్లలు కూడా బద్ధకస్తులు...''


"మరి మీకు మీ పిల్లలకి ఇంతకాలం ఎవరు వండి వార్చారో...!? టైముకి అన్నీ ఎవరు అమర్చుతున్నారో...!? పెళ్లికి ముందు నేను ఎంత స్లిమ్‌గా, నాజుగ్గా వుండేదాన్నో మీకు తెలీదా...? ఏదో కాస్త ఒళ్లు చేసానని 'బొండాం'అంటారా...!? ఇంటి పని ఎంతుంటుందో మీకు తెలుసా...? మీ పిల్లలేమో రాక్షసులు...మాట వినరు. మీరేమో 'టింగు రంగా' అంటూ 'నీట్'గా తయారై వెళ్లిపోతారు. వంట వండి, బట్టలు ఉతికి, అంట్లు తోమి అలసిపోయి, చేతులు నొప్పిపెట్టి నేను ఏడుస్తుంటే నన్ను తిడ్తారా..!? ఏదో రిలాక్స్ కోసం టివి చూస్తే తప్పు పడ్తారా...!!'' అని సునంద ముక్కు చీదింది.

"పని మనిషి ఎందుకు రావట్లేదు..?'' అని ప్రశ్నించాడు సత్యమూర్తి.

"ఏమో దానికేం రోగమో....! నాలుగు రోజులకో సారి చెప్పా చెయ్యకుండా మానేస్తుంటుంది.


"అయినా సునందా! నీ దగ్గర ఎవ్వరూ చేయలేరే! ఇప్పటికి పాతిక మందైనా మారి వుంటారు...'' అని వంకర నవ్వు నవ్వాడు సత్యమూర్తి.

సునందకి ఒళ్లు మండిపోయింది. "ఆఁ...నేను గయ్యాళిని...అందుకే నా దగ్గర ఎవ్వరూ పనిచేయలేరు. అయినా మీకు నా మీద ప్రేమ అభిమానం ఏమాత్రం లేవు. ఎంతసేపు ఇది బాగాలేదు. అది బాగాలేదు. ఇది చేయలేదు. అది చేయలేదు. అని తిడుతున్నారు. అసలు ఇంటి విషయాలు మీరేం పట్టించుకుంటున్నారు? పిల్లల గురించి ఏం ఆలోచిస్తున్నారు? ఏం చదువుతున్నారు? ఎలా చదువుతు



## ఆక్యుపంక్చర్‌తో మెడనొప్పి మాయం

కొన్ని ఆరోగ్య సమస్యల్ని మనం కొని తెచ్చుకుంటూ ఉంటాం. అలాంటి ఆరోగ్య సమస్యల్లో మెడనొప్పి ఒకటి. ఆక్యుపంక్చర్‌లో కొన్ని పద్ధతులను ఆచరించడం వల్ల తరచుగా వేధించే మెడనొప్పి నుంచి విముక్తి పొందవచ్చంటున్నారు డాక్టర్లు. విశ్వవ్యాప్తంగా **26** నుంచి **71**శాతం మంది తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి మెడనొప్పితో బాధపడుతున్నారని ఓ సర్వేలో తేలింది. మెడనొప్పిని అలక్ష్యం చేస్తే అది జీవితాంతం వేధించే వీలుంటుందని మెక్‌మాస్టర్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ కీన్ అంటున్నారు. మెడనొప్పితో బాధపడే వ్యక్తులకు సాధారణ మందులతో పాటూ ఆక్యుపంక్చర్‌ని పరిచయం చేయగా సానుకూల ఫలితాలు లభించాయంటున్నారు డాక్టర్ కీన్. సాధారణ వైద్యం తీసుకున్నవారి కంటే ఆకుపంక్చర్ విధానాలను ఆచరించినవారు మెడనొప్పి నుంచి సత్వర ఉపశమనం పొందారని డాక్టర్ కీన్ సహచరులు పేర్కొంటున్నారు. ఈ థెరపీలో భాగంగా చేసే చికిత్స వల్ల ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్‌లు కలగవని వారంటున్నారు. అందుకే మెడనొప్పితో ఇబ్బంది పడేవారు డాక్టర్ల సలహానుసరించి ఆక్యుపంక్చర్ చికిత్సని తీసుకోవడం వల్ల సత్ఫలితాలు పొందవచ్చని డాక్టర్ కీన్ సెలవిస్తున్నారు.




న్నారు? అని ఎప్పుడైనా ఆరా తీసారా? మీ పుత్ర రత్నానికి సైకిల్ కొనిచ్చారు. పొద్దస్తమానం వాడు ఆ సైకిల్ వేసుకొని తిరుగుతాడు. మీరా పిల్లల్ని దండించరు. నేను దండిస్తే నా మీద విరుచుకుపడ తారు. ''అని గయ్ మంది.

''అబ్బబ్బా! నిన్ను అనవసరంగా కదిపాను...'' అని నుదురు కొట్టుకున్నాడు చేతితో. ప్లాస్టిక్ డబ్బా పడి ముక్కు ఎర్రగా వాచిపోయింది.

''కదపడం కాదు.... ఈ రోజు నుంచి మీరు కూడా ఇంట్లో పని చేస్తుండాలి...అలా చేస్తేనే ఇల్లు, పరిసరాలు శుభ్రంగా వుంటాయి'' 'శుభ్రత...శుభ్ర త' అని స్పీచ్ ఇవ్వడంకాదు అంది సునంద.

''నేనా...!?'' అని నోరెళ్లబెట్టాడు సత్యమూర్తి.

''అవును... ఏం మీరేమైనా ఆకాశం నుంచి ఊడి పడ్డారా..!? చాలామంది మగాళ్లు ఇళ్లల్లో వంట చేస్తారు... బట్టలు కూడా ఉతుకుతారు...తె లుసా..!? అందిసునంద.

''నాకు ఇలాంటివి నచ్చవు...'' అని చిరాకు పడ్డాడు సత్యమూర్తి.

''అలా అయితే ఈ రోజు నుంచి నేను ఏ పని చెయ్యను. మీకు కావల్సినంత శుభ్రంగా ఇల్లు ఉండాలంటే మీరు కూడా ఇంటి పనులు చేయా లి...'' అని చరచరమని నడిచి వెళ్లిపోయింది సునంద.

సత్యమూర్తి నిర్ఘాంతబోయాడు. తన భార్య ఇంత తీవ్రంగా స్పందించి తనకే 'జర్క్' ఇస్తుందని ఊహించలేకపోయాడు.

***

సునంద పిల్లల్ని తీసుకొని తన అన్నగారింటికి హైదరాబాద్ వెళ్లి నాలుగు రోజులయ్యింది. ఈ నాలుగు రోజులు సత్యమూర్తికి భారంగా గడి చాయి. పనిమనిషి రావడంలేదు. ఇల్లంతా మట్టికొ ట్టుకుపోయి వుంది. 'శుభ్రత....శుభ్రత' అని తెగ దంచుకునే సత్యమూర్తికి ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.

రోజుకి ఒకట్రెండుసార్లు స్నానం చేసి శరీరాన్ని శుభ్రం చేసుకుంటున్నాం... అలాగే ఏదైనా రోగం వస్తే నయం చేసుకుంటున్నాం... అటువంటి మనం నివసిస్తున్న ఇంటిని, పరిసరాలను ఎందుకు శుభ్రంగా ఉంచుకోకూడదు...!? దీనికి ఏదో సొల్యూ షన్ ఆలోచించాలి.

పనిమనుషుల మీద ఆధారపడే సునంద వాస్తవం తెలుసుకోవాలి. టివి వుంటే చాలు అను కునే సునందకి చిన్న షాక్ ఇచ్చాడు.

***

నాలుగు రోజుల్లో వస్తానని వెళ్లిన సునంద వారం రోజుల తర్వాత ధీమాగా ఇంటి ముందు ఆటోలో దిగింది పిల్లలతో.

తలుపులు బార్లా తెరిచి వున్నాయి. ఎవరో అమ్మాయి ఇంట్లో తిరుగుతున్నట్లుగా అని పించింది. ''నేను లేకుండా చూసి ఎవర్తినో తెచ్చు కొని కులుకుతున్నట్లుగా వుంది...'' అనుకొని గబ గబా ఇంట్లోకి వచ్చిందిసునంద. ఆటో శబ్దం విని నవ్వుతూ గదిలోంచి బయటకి వచ్చాడు సత్య మూర్తి.

గదులన్నీ నీట్‌గా వున్నాయి. గదులలోని వస్తు వులు ఒక క్రమ పద్ధతిలో అందంగా అమర్చి వున్నా యి...గోడలు అప్పుడే సున్నం వేసినట్లుగా తెల్లగా మెరిసిపోతున్నాయి...

ఇల్లంతా కలియతిరిగి...చలాకీగా తిరుగుతున్న అందమైన అమ్మాయిని చూసి ఆశ్చర్యంతో, అను మానంతో ఎవరండీ ఈ అమ్మాయి..!? అని అడి గింది సునంద.

''ఈ అమ్మాయి పేరు ఊర్వశి. ఇక నుంచి మనతో పాటే వుంటుంది. నీవు ఏ పనిమనిషిని పెట్టనక్కర్లేదు. నీవు కూడా ఏ పనీ చేయనక్కర్లేదు. అన్ని పనులు ఊర్వశి చూసుకుంటుంది. ఈమెకి నెలకి మూడు వేలు జీతం. నీవు ఎంచక్కా టివి చూసుకోవచ్చు...'' అని సత్యమూర్తి చెప్తుంటే సునంద కళ్లు తిరిగి 'ధబీ'మని నేల మీద పడిపో యింది.

ఇలా జరుగుతుందని సత్యమూర్తి ముందే ఊహించాడు. ఎందుకంటే తనకంటే అందమైన స్త్రీ భర్తకి దరిదాపుల్లో తిరగడం ఏ ఇల్లాలు సహించదు. ఈ విషయంలో మాత్రం స్త్రీ చాలా జాగ్రత్తగా వుంటుంది.

నెల రోజుల తర్వాత సునంద పదికిలోల బరువు తగ్గింది. ఇల్లు, పరిసరాలు శుభ్రంగా, అందంగా కనిపించసాగాయ్. ఇప్పుడు ఈ ఇంట్లో ఊర్వశిలాంటి అందమైన అమ్మాయి లేదు. స్లిమ్‌గా తయారైన సునంద మాత్ర సత్యమూర్తి కంటికి శోభ నపు రాత్రి సునందలా కనిపించసాగింది ప్రతి దినం.

★